TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 41 | బుధవారం, మే 22, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## తిరుమల చేరుకున్న సిఎం రేవంత్

కుటుంబంతో సహా ప్రత్యేక విమానంలో రాక...



2లో..

## దేశ ప్రజలే నా వారసులు

- ఇండియా కూటమికి బుద్ధి చెప్పిన ప్రజలు
- ఐదు దశల్లోనే వారి ఓటమి ఖాయం అయ్యింది
- జూన్ 4న ఫలితాలతో మరింత స్పష్టం
- బీహార్ ప్రచారంలో ప్రధాని మోడీ



2లో..

## విపక్షాలపై మండిపడ్డ మోదీ






ఆరు గ్యారెంటీలతో

## బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం,మే21:**
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం చూసి బీఆర్ఎస్ ఏడుపు గొట్టు రాజకీయాలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే అగ్ర దేశాల సరసన భారత్ నిలిచిందని కొనియాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం ఖరారైందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నవిజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో నియోజకవర్గసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడు తూ..దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దేనని తెలిపారుమల్లన్న అధికార పార్టీలో ఉన్న ఆయన గొంతు మూగబోదని చెప్పారు. శాసన మండలిలో మీ గొంతుకగా మల్లన్నను గెలిపించాలని కోరారు. రేవంత్‌పాలనలో అన్ని రంగాలుసంతోషంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. బొనస్ అంటేతెలియని వారు సన్నవడ్ల బోనస్‌పై మాట్లాడుతున్నారని తుమ్మల పేర్కొన్నారు.



2లో..

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: సీఎం



మమతా బెనర్జీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## అభిజిత్‌పై ఈసీ కొరడా

**కోల్‌కతా,మే,21:**
ఇటీవల ఎన్నికల బహిరంగ సభలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అభిజిత్ గంగోపాధ్యాయకు ఎన్నికల సంఘం షాకిచ్చింది. 24 గంటల పాటు ప్రచారం చేయకుండాఆయనపై నిషేధం విధించింది. అలాగే, ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇతరుల వ్యక్తిగత జీవితం పైన విమర్శలు చేసే ప్రకటనలు చేయవద్దనిఇలాంటివి చేయడం మానుకోవాలని భారత ఎన్నికల సంఘం(ఈసీ) సూచించింది. హైకోర్టు న్యాయమూర్తి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన బీజేపీ నేత అభిజిత్ గంగోపాధ్యాయ ఇటీవలముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎంత మొత్తానికి అమ్ముడవుతోంది.. ఆమె రేటు రూ. 10లక్షలా..? అనిఅన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని లేపాయి. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ప్రచారంలో పాల్గొనకుండా ఆయనపై నిషేధం విధించాలని, అలాగే అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా ఆయనతో పాటు బీజేపీ నాయకులను ఆదేశించాలని డిమాండ్ చేసింది.

2 లక్షల ఉద్యోగాల మాటే లేదు..

## నిరుద్యోగ భృతి ఊసే లేదు

ఐదు నెలల్లో కాంగ్రెస్ ఐదేళ్ల అపఖ్యాతి మూటగట్టుకుంది

ఓట్ల నాడు ఒక మాట.. నాట్ల నాడు మరో మాట చెప్పడమే కాంగ్రెస్ నైజం: కేటీఆర్

2లో..



పోస్టులను భర్తీ చేయకుండా బీజేపీ రిజర్వేషన్లను హిందూ-ముస్లిం

## సమస్యగా మారుస్తోంది: ఖర్గే

**న్యూఢిల్లీ,మే,21:**
దేశంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ ప్రయోజనాలను అందించడానికి కాంగ్రెస్ అనుకూలంగా ఉందని,కానీ బీజేపీ రిజర్వేషన్లను హిందూ-ముస్లిం సమస్యగా మార్చి రెండు వర్గాల మధ్య వివాదాలు సృష్టిస్తుందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఒక మీడియాతో అన్నారు. ప్రజలకు రిజర్వేషన్ ప్రయోజనాలను దూరం చేసింది బీజేపీయేనని ఖర్గే ఆరోపించారు. కేంద్రంలో 30 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా కూడా వాటిని భర్తీ చేసేందుకు ప్రయత్నించలేదు. వాటిని భర్తీ చేసినట్లయితే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ అభ్యర్థులకు దాదాపు 15 లక్షల ఉద్యోగాలు వచ్చేవి. యూనివర్శిటీల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పే ప్రొఫెసర్లను నియమించడం లేదు, ఎస్సీ,



ఎస్టీ,ఓబీసీ వర్గాల అభ్యర్థులను కాకుండా బీజేపీ, ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందిన వ్యక్తులకు ప్రయోజనాలను అందిస్తుందని కాంగ్రెస్ చీఫ్ ఆరోపించారు.
ఉద్యోగాల భర్తీగురించి ఆలోచనచేయకుండా బీజేపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, మాయమాటలు చెబు తుందని ఖర్గే అన్నారు. కాంగ్రెస్ నుంచి కొంతమంది నాయకులు బీజేపీలో చేరడం మాట్లాడిన ఆయన, పార్టీని వీడినవారు పార్టీ సిద్ధాంతంలో పాతుకుపోలేదని అన్నారు.
వారు రాహుల్ గాంధీతో తిరుగుతారు. వారికి మంత్రి పదవులు వచ్చేలా చూశారు, వారికి రాజకీయ గుర్తింపును కల్పించడంలో సహాయం చేశారు. ఇప్పుడు వారికి అకస్మాత్తుగా, రామ మందిరం గుర్తుకు వచ్చిందా? అని విమర్శించారు.

అపాయింట్మెంట్

## కన్ఫామ్ అయింది..

### ఒక్కొక్కరి సంగతి చెప్తా: మల్లారెడ్డి

**హైదరాబాద్,మే,21:**



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ పరిధి సుచిత్రలోని ఓ భూమి వివాదం విషయంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే అ డ్లూరి లక్ష్మణ్‌కు మధ్య మాటల యుద్ధం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఆ భూమి నాదంటే నాదంటూ ఒకరికొకరు ఎవరూ తగ్గడం లేదు. ఈ క్రమంలో ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు మల్లారెడ్డి సవాల్ విసిరారు. సుచిత్రలోని తన భూమి పత్రాలు ఫేక్ అని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు తాను సిద్ధమంటూ మల్లారెడ్డి ఛాలెంజ్ చేశారు. మరి ఆ భూ పత్రాలు సరైనవి అయితే.. రాజీనామా చేసేందుకు సిద్ధమా అని లక్ష్మణ్‌కు సవాల్ విసిరారు. ఈ క్రమంలోనే వీరు పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఫలితాల కోసం ఎదురుచూస్తోన్న సమయంలో రాజకీయ వేడిని పెంచుతున్నారు. తాజాగా.. ఇవాళ భూ వివాదంపై స్పందిస్తూ మల్లారెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ తతను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలతో, ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లను చూపుతూ తన భూమిని కబ్జా చేసేందుకు ట్రై చేస్తున్నారని అన్నారు. తన దగ్గర ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉన్నాయని తెలిపారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కన్ఫామ్ అయిందని, ఈ వ్యవహారం అంతా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని మల్లారెడ్డి చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర గీతానికి ఆస్కార్ గ్రహీత సంగీతం

**హైదరాబాద్,మే,21:** కొన్నాళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో 'జయ జయహే తెలంగాణ' పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.. ఈ పాటను ప్రముఖ కవి అందెశ్రీ రాశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందే ఈ పాట రాయగా తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గీతంగా ఎంపిక చేశా రు. ఈ పాట రాసిన అందెశ్రీ చదువుకోలేదు. ఆయన జనగామ జిల్లా రేవర్తికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించారు. పశువుల కాపరిగా తాపీ మేస్త్రీగా పని చేశారు. కవిత్వం ఆయనకు సహజంగానే వచ్చింది, రాయడం నేర్చుకుని విద్యావంతుడయ్యాడు.



# తిరుమల చేరుకున్న సీఎం రేవంత్

తిరుపతి,మే21:
తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరుపతి వెళ్లారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో మంగళవారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి కుటుంబ సమేతంగా చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. మళ్లీ తిరుపతి నుంచి తిరిగి బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మనవడి తలనీలాలు సమర్పించేందుకు రేవంత్ కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. నేటి నుంచే తిరుమలలో వీఐపీ దర్శనాలు ప్రారంభమవడంతో కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్లారు.



కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం చేసుకోనున్నారు. రాత్రికి రచనా అతిథిగృహంలో రేవంత్ బస చేస్తారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా బాలాజీని దర్శించు కోనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రచనా అతిథిగృహం వద్ద రేవంత్ రెడ్డికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. తన మనవడి పుట్టెంట్రుకలను రేవంత్ కుటుంబ సభ్యులు స్వామి వారికి సమర్పించనున్నారు. రేపు ఉదయం శ్రీవారిని రేవంత్ దర్శించుకోనున్నారు. అనంతరం బుధవారం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. కాగా మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో పరిశ్రమల భవన్‌లో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే సీఎం రేవంత్ తిరుమల పర్యటనతో పలు శాఖలపై ఈరోజు సాయంత్రం నిర్వహించాల్సిన సమీక్షలు, ఇతర కార్యక్రమాలు రద్దు చేసినట్లు సీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# దేశ ప్రజలే నా వారసులు: మోదీ

మొదటి పేజీ తరువాయి

పట్నా,మే,21: అవినీతి,బుజ్జగింపు రాజకీయాలు, సనాతన వ్యతిరేక ఆలోచనా విధానం కలిగిన విపక్షాల కూటమికి.. ఈ ఎన్నికల ఫలితాల్లో భారీ ఎదురుదెబ్బ తప్పదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్‌లపై పరోక్షంగా విరుచుకుపడిన ఆయన.. సంపన్న కుటుంబాల్లో జన్మించిన వారికి సామాన్యుల కష్టాలు తెలియవన్నారు. తనకు వారసులు ఎవరూ లేరని, దేశ ప్రజలంతా తన వారసులేనన్నారు. బిహార్‌లోని తూర్పు చంపారన్, మహారాజ్ గంజ్‌లలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్న మోదీ విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, తుక్డే-తుక్డే గ్యాంగులకు ప్రాతినిధ్యం వహిస్తోన్న విపక్షాల కూటమి పాపాలతో దేశం ముందుకుసాగదు. సనాతన ధర్మాన్ని దూషించే వికృత మనస్తత్వం వారిది. రానున్న రెండు దశలు, ఆ తర్వాత తుది ఫలితాల్లో వారికి భంగపాటు తప్పదు. అణగారిన వర్గాల రిజర్వేషన్లను లాక్కొని.. ఓ వర్గం వారికి కేటాయించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. అంబేడ్కర్ లేకుంటే ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లను నెహ్రూ కల్పించేవారు కాదు" అని మోదీ పేర్కొన్నారు. "ఎన్నికల తర్వాత నేను విశ్రాంతి తీసుకుంటానని కొందరు (తేజస్వీ)చెబుతున్నారు. నా కన్నీళ్లు చూడాలని రాజకుమారుడు (రాహుల్ గాంధీ) కోరుకుంటున్నాడు. నేను జీవితం చరమాంకానికి చేరుకున్నానని, వారణాసి నుంచి పోటీ చేస్తున్నానని ఓ నాయకుడు (అఖిలేశ్) చెబుతున్నాడు. ఇలా సంపన్న కుటుంబాల్లో జన్మించిన వీళ్లకు..సామాన్యుల కష్టాలు తెలియవు" అని విపక్ష నాయకులపై మండిపడ్డారు.



# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం: సీఎం



హైదరాబాద్,మే,21: ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. దేశ ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు..
# నిరుద్యోగ భృతి ఊసే లేదు




నల్లగొండ,మే,21:
నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం - వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం- నల్లగొండ - వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 4 లక్షల70 వేల మంది పట్టభద్రులు ఉన్నారు. మరి అరచేతిలో వైకుంఠం చూపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..? పదేండ్ల పాటు నిజాయితీగా పని చేసిన బీఆర్ఎస్‌కు ఓటేద్దామా..? ఒక గోల్డ్ మెడల్ సాధించి ప్రజాసేవకు అంకితమైన రాకేశ్ రెడ్డికి ఓటేద్దామా..? మీడియా, యూట్యూబ్ అడ్డం పెట్టుకుని దందాలు చేసే చీటర్లకు ఓటేద్దామా..? అనేది ఆలోచించాలని పట్టభద్రులకు కేటీఆర్ సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. జాబ్ క్యాలెండర్ లేదు. మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ అంటున్నాడు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. ఉద్యోగాలు ఇచ్చామని డైలాగులు కొడితే నమ్మేందుకు మనం పిచ్చోళ్లామా..? కాంగ్రెస్ చెప్పిన 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు. మీ తరపున కొట్లాడాలి అంటే మాకు బలమివ్వాలి. కానీ బాకాలు ఊదేవాళ్లకు కాదు అని కేటీఆర్ చెప్పారు. ఈ ప్రభుత్వం ఐదు నెలల్లో అన్ని వర్గాలను మోసం చేసింది. ఐదు నెలల్లోనే ఐదేండ్ల అపఖ్యాతిని మూటగట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. బ్రహ్మాండంగా ఉన్న పరిస్థితిని చెడగొట్టుకున్నామని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పుడైనా ఆలోచించి ఓటేయండి.. ఆగం కాకండి. ఎవరి వల్ల లాభం జరుగుతదో ఆలోచించాలి. బ్లాక్‌మెయిలర్లు, దందాలు చేసేటోళ్లకు అవకాశం ఇస్తే సమాజానికి తీవ్ర నష్టం. సన్న వడ్లకు మాత్రమేబోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్న సన్నాసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే గ్రాడ్యుయేట్లు సరైన తీర్పునివ్వాలి. ఈ ఎన్నికల్లో రాకేశ్ రెడ్డికి ఆశీర్వాదం ఇస్తే ప్రభుత్వం నిలదీసే అవకాశం ఉంటుంది అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీకి భిన్నంగా సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసమని, దగా, నయవంచన అని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్యారెంటీ కార్డులో వరిపంటకు రూ.500 బోనస్ అని ప్రకటించి.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతారా అంటూ ప్రశ్నించారు. ప్రచారంలో ప్రతి గింజకు అని ఊదరగొట్టి.. ప్రభుత్వంలోకి రాగానే చేతులెత్తేస్తారా అని నిలదీశారు. ఇది ప్రజా పాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని సామాజిక మాధ్యంఎక్స్ వేదికగా విమర్శించారు. 'నిన్నటిదాకా సాగు నీరు ఇవ్వక సావగొట్టారు, కరెంట్ కోతలతో పంటలను ఎండగొట్టారు, కష్టించి పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాలపాలు చేసి ఆగం చేశారు. ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా అన్నారు.. ఇవ్వలేదు. .

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు అన్నారు.. కానీ వేయలేదు. ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ అన్నారు.. చేయలేదు. నేడు బోనస్ విషయం లో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయటపెట్టారు. ఓట్ల నాడు ఒకమాట..

నాట్ల నాడు మరోమాట చెప్పడమే కాంగ్రెస్ నైజం. అసెంబ్లీ ఎన్నికల్లో గాలిమాటలతో గారడీ చేసింది కాంగ్రెస్ పార్టీ. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా తన నిజస్వరూపాన్ని బయటపెట్టింది.. కాంగ్రెస్ సర్కారు. ఎద్దేడ్సిన యవుసం, రైతేడ్చిన రాజ్యం నిలబడదు. నమ్మి ఓటేసినందుకు.. రైతుల గొంతు కోసిన కాంగ్రెస్ సర్కారును అన్నదాతలు ఇక వదిలిపెట్టరు. పల్లె పల్లెనా ప్రశ్నిస్తారు, తెలంగాణ వ్యాప్తంగా నిలదీస్తారు, కపట కాంగ్రెస్‌పై సమరశంఖం పూరిస్తారు. నేటి నుంచి రైతన్నల చేతిలోనే కాంగ్రెస్ సర్కారుకు కౌంట్ డౌన్ షురూ' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అసంపూర్తి సర్వీసు రోడ్డుతో అవస్థలు

చౌటుప్పల్ :చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయింది. మల్కాపురం నుంచి నందిగామ వరకు జాతీయ రహదారిని నిర్మించిన జీఎంఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ గుత్తేదారు సంస్థ ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. వారు స్థానికంగా 2014లో సర్వీసు రోడ్డును జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించారు. స్థానికులు కొందరు తమ సొంత స్థలం అంటూ అభ్యంతరం తెలపడంతో స్థానికంగా బస్‌స్టేషన్ పక్కన సమాధులు ఉన్న చోట, కళాంజలి దుకాణం ప్రాంతంలో తారు రోడ్డు వేయలేదు. లక్కారంలో అడ్డుగా ఉన్న దర్గా విషయంలో ముతవలి అభ్యంతరం చెప్పడంతో సర్వీసు రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. దీంతో పాటు స్థానికంగా చెరువు అలుగు నుంచి విడుదలయ్యే వరద నీరు పారేందుకు ప్రత్యేకంగా కాలువలు నిర్మించలేదు. దీంతో రెండేళ్ల క్రితం అలుగు నుంచి విడుదలైన వరదనీరు సర్వీసు రోడ్డును ముంచెత్తింది. ఇళ్లు జలమయం అయ్యాయి. చెరువు అలుగు ప్రదేశం నుంచి వలిగొండ చౌరస్తా వరకు సర్వీసు రోడ్డును పురపాలిక ఆధ్వర్యంలో పొక్లెయిన్‌తో తవ్వి వరద నీటిని డ్రైనేజీలోకి మళ్లించాల్సి వచ్చింది. ఆ గోతులు అలాగే ఉన్నాయి. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. పాదచారులు, వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చౌటుప్పల్-లక్కారం మధ్య రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో దర్గా ఎదుటి నుంచి మళ్లీ సర్వీసు రోడ్డులోకి హైవేపై రాంగ్ రూట్‌లో వంద మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దర్గా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు మాటు వేసి రాంగ్‌రూట్‌లో వచ్చావంటూ ఫొటో తీసి జరిమానా చలాన్లను ద్విచక్రవాహనదారుల ఇళ్లకు పంపుతున్నారు. ఇది నిత్యం ఇక్కడ ఎదురయ్యే సమస్య. రెండోది...వివిధ అవసరాల కోసం ఇళ్ల నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు వారి వాహనాలను నిలిపేందుకు పట్టణ కేంద్రంలో పార్కింగ్ స్థలాలను ఎక్కడా కేటాయించలేదు. దీంతో గత్యంతరం లేక సర్వీసు రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాల ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, తమకీ జరిమానాలు తప్పేవని వాహనదారులు లబోదిబోమంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్‌లో ఇరువైపులా సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన బాధ్యత మా సంస్థదే. 2014లో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో స్థలం విషయంలో అభ్యంతరం వచ్చింది. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆపేశాం. కోర్టు నుంచి ఆదేశాలు వస్తే అసంపూర్తి సర్వీసు రోడ్డును పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం.



# విద్యుత్తు కోతలు.. తీరని వెతలు

కాగజ్‌నగర్ :సిర్పూరు- కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలాలను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు.



10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

# రహదారుల నిర్మాణమెప్పుడో?



సిరిసిల్ల: జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. రెండేళ్లుగా రహదారుల మరమ్మతులకు సంబంధించి పనులు సరిగా సాగకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. వీటికితోడు గత జులైలో కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా సుమారు వంద కిలోమీటర్ల మేర రహదారులు, పలుచోట్ల వంతెనలు, కల్వర్టులు శిథిలమయ్యాయి. వీటికి రూ.35 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. శాశ్వత మరమ్మతులతోపాటు వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం ఇంజినీరింగ్‌శాఖలతో సమీక్ష నిర్వహించింది. జిల్లా నుంచి పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.29.30 కోట్లతో కొత్త రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటికి సెప్టెంబరు నెలలో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. టెండర్ల ప్రక్రియలో ఉండగానే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ప్రస్తుతం ఈ పనులన్నీ రద్దు చేశారు.

వేములవాడ డివిజన్‌లో వేములవాడ చెక్కపల్లి రహదారికి రూ.2.60 కోట్లు, కోనరావుపేట మండలం ఎక్లాస్‌పూర్, కోనరావుపేట మండల కేంద్రంలోని వంతెన నిర్మాణాలకు రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. దీనిలో ఎక్లాస్‌పూర్‌లో వంతెన పూర్తయినా ఇరువైపులా రహదారి అసంపూర్తిగా మిగిలింది. మండల కేంద్రంలో వంతెన నిర్మాణ దశలో ఉంది. కల్వర్టులు శిథిలమయ్యాయి. వీటికి రూ.35 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. శాశ్వత మరమ్మతులతోపాటు వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం ఇంజినీరింగ్‌శాఖలతో సమీక్ష నిర్వహించింది. జిల్లా నుంచి పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.29.30 కోట్లతో కొత్త రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటికి సెప్టెంబరు నెలలో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి.మొత్తం నాలుగు రహదారులకు రూ.6.30 కోట్లు మంజూరు కాగా వాటిలో రూ.1.49 కోట్లతో చేపట్టిన ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి, రేపాక రహదారి మాత్రమే పూర్తయింది. ఈ పనులకు సంబంధించిన బిల్లులు కూడా ఎస్టీవోలో పెండింగ్‌లో ఉన్నాయి. సీఆర్ఆర్ కొత్త రహదారుల పనుల్లో భాగంగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి నుంచి రాజుపేట రహదారి 3.50 కిలోమీటర్ల మేర పూర్తిగా శిథిలమైంది. దీనికి రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీర్నపల్లి మండలం కేలోతుతండా, ఎల్లారెడ్డిపేటలో గిద్దెచెరువు-రాజన్నపేట, ముస్తాబాద్ మండలం నామాపూర్, తంగళ్లపల్లి మండలం మండేపల్లి, ఇందిరమ్మనగర్ రహదారి నిర్మాణం, గంభీరావుపేట మండలం గోరంటాల రత్నగిరిపల్లి, ముస్తాబాద్ మండలం గూడూరు పోత్గల్‌లో వంతెనల నిర్మాణం చేపట్టాలి.

# వేతనం పెంచరు.. క్రమబద్ధీకరించరు

సిరిసిల్ల :విద్యాశాఖలో గత పదమూడేళ్లుగా పని చేస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో అధికారులు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించారు. అయినా స్పందన లేకపోవడంతో 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజుల పాటు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షలు విరమించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధుల్లో చేరారు. తరవాత ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వీరి పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్పీ)లను స్కూల్ అసిస్టెంట్‌లకు సమానమైన విద్యార్హతలతో నియమించారు. వీరికి నెలకు వేతనం రూ.19,350 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేవిధంగా కేజీబీవీ, యూఆర్ఎస్‌ల్లో టీచింగ్, నాన్ టీచింగ్, కంప్యూటరు ఆపరేటర్లు, ఎంఐఎస్ సమన్వయకర్తలు, ఐఈఆర్పీలు, పీటీఐ, ఎమ్మార్పీ మెసేంజర్స్‌లు తదితరులు కూడా పని చేస్తున్నారు. వీరంతా వేతనాలు పెంచడంతో పాటు క్రమబద్ధీకరించాలని ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యారంగంలో నిర్వహించే పనులతో పాటు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలకు కూడా వీరిని వినియోగించుకుంటున్నారు.

## సంపాదకీయం

బుధవారం, మే 22, 2024

# లౌకికవాదాన్నీ వక్రీకరణ...!

రాజకీయ పార్టీలు, 2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడిముబ్బడిగా కురిపిస్తున్నాయి. అటు ఎన్డీఏ, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీఏ కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీఏ ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరట మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోదీ ఇటీవల నేనే అసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడటం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. అయితే బీజేపీ వాళ్లు అంబేద్కర్‌నే వక్రీకరించడానికి పూనుకున్నారు. కానీ ఆయనది లౌకికవాదం. ఆయన అన్ని మతాలకు స్వేచ్ఛను ఇస్తూనే మతం మారే హక్కులు కూడా ఆయనే కల్పించారు. కానీ బీజేపీ వారు అంబేద్కర్‌ను వక్రీకరించటంలో బీజేపీ వాళ్లు అంబేద్కర్ జీవించిన కాలం నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన బీజేపీ వాళ్లు, ఆర్ఎస్ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ఒక పార్లమెంట్ సభ్యుడు దగ్గర దగ్గర 70 లక్షల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉంటాడు. ఆ స్థానాల్లోకి బీజేపీ స్వాములను, యోగుల్ని, పారిశ్రామికవేత్తల్ని, బడా పెట్టుబడిదారులను, నేర చరిత్ర ఉన్న వారిని రంగంలోకి దించి పార్టీ పేరుతో ధనం కుమ్మరించి, మద్యం కుమ్మరించి, మత్తుమందుల ఆశ చూపి, ప్రజలను మభ్యపెట్టి గెలిచి పార్లమెంటు సభ్యులుగా వెళ్తున్నారు. వెళ్లిన వాళ్లు మళ్లీ ఆ నియోజకవర్గానికి రావడం లేదు. వారి వారి పరిశ్రమలను, వారి కాంట్రాక్ట్‌లను, తమ నల్ల డబ్బులను, తాము చేసే దుష్కృత్యాలను కాపాడుకోవడానికి పార్లమెంటు సభ్యత్వాన్ని వాడుకుంటున్నారు. ఈనాడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండడానికి ఇటువంటి పార్లమెంటు సభ్యులే కారణం. నిజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేని వారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంట్ నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు, రాష్ట్రాన్ని గురించి గానీ, నియోజకవర్గ సమస్యలను గురించి గానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. పార్లమెంట్‌లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది?, స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి?, కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి?, పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద రాజ్యాంగ పరంగా చర్చించే వాళ్ళు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంట్ భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపీలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చే స్థాయికి పార్లమెంట్ దిగజారింది. మత వేషధారణతో పార్లమెంటుకు హాజరవుతున్నారు. భారత రాజ్యాంగాన్ని వేషధారణలోను, భాషణలోను, ఆచరణలోను, నిరాకరించే ప్రయత్నాన్ని చేస్తున్నాయి బీజేపీ అనుబంధ సంఘాలు. అన్ని పార్టీలు ఓటు యొక్క సామాజిక ఆర్థిక విలువలను ప్రచారం చేయకుండా ఓటును కొనడం ద్వారా, ఓటును కొల్లగొట్టడం ద్వారా, ఓటును మత కుల నినాదాల ద్వారా, ఒత్తిడితో ఓటును తమకు అనుకూలంగా సాధించాలని చూస్తున్నారు. పెద్ద పెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్ళు, విజ్ఞత ఉన్నవారు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరగడమే! భారతదేశపు యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తు మందులు తీసుకుంటున్నారు. నల్ల మందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెరస్ వంటి వాటితో పాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకుని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు.

# ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం


## - పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



**తెలంగాణా క్యాపిటల్ న్యూస్ చిగురుమామిడి (కరీంనగర్):** శ్రీలక్ష్మీనరసింహస్వామి జయంతిని పురస్కరించుకుని చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని గుట్టపై గల హరిహర క్షేత్రంలో ఆలయ ప్రధాన అర్చకులు కుర్జి శ్రీనివాస్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీహరిహర పీఠం వ్యవస్థాపకులు కుర్జి ఆదిశేషు వర్ధన స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చెంచులక్ష్మి లక్ష్మీ సమేత శ్రీ నరసింహ స్వామి వారి కళ్యాణమును, శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంను తిలికించేందుకు గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధి కురవాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వేసిన కోలాట ఆటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జంగ రాజయ్య,శ్యామల, బాలు, సత్య, శెట్టి బాలయ్య, శ్రీలత, గంధం జగదీశ్వర్ పావని, గాజుల సతీష్ స్రవంతి,రాములు, చంద్రకళ, సరళ, బొమ్మనపల్లి గ్రామ భక్త బృందం, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మానసా దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

## - ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** గన్నేరువరం మండలంలోని కాసింపేట మానసవరం గ్రామంలోని మానసా దేవి ఆలయ షష్టమ వార్షికోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెండ్యాల అమర్నాథ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు మానసా దేవి అమ్మవారికి నిత్య హోమం, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై 108 నాగ ప్రతిమలకు, శివలింగాలకు జలాభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

### ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రత్యేక పూజలు

ఆలయ వార్షికోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మానసా దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ వేడుకలలో ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, స్వప్న, గౌరవ చైర్మన్ బద్దం చిన్న నరసింహారెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, గంప వెంకన్న, మల్లేశ్వరి, నగునూరు శంకర్, బద్దం రాజేశ్వర్ రెడ్డి, బద్దం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిట్టల భూమేశ్ జన్మదిన వేడుకలు

## - జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల పట్టణం:** ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిట్టల భూమేష్ ముదిరాజ్ 50వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆసుపత్రుల్లో పళ్ళు బ్రేడ్ పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాల పైగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు వారిసాదకబాదకాల్లో తల్లోనాలుకగా ఉంటూ ప్రజా పోరాటాలు చేసిన నాయకుడు పిట్టల భూమేష్ అని ముదిరాజు సామాజికవర్గ సమాస్యలపైన,బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రయోజనాల కోసం, పరితపిస్తూ అనునిత్యం ప్రజల్లో ఉన్న నాయకుడు పిట్టల భూమేష్ ప్రజా ప్రయోజనం కోసమే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపకుడు బొడ్డు దేవయ్య,రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏరెడ్డి మల్లారెడ్డి,జిల్లా అధ్యక్షుడు మిర్యాల్కర్ శ్రీనివాస్, ఎడ్ల రాజ్ కుమార్, ఉస్మానియా యునివర్సిటీ జే ఎ సి నాయకుడు లింగంపల్లి రవితేజ, సామల వెంకన్న, లింగంపల్లి మధూకర్, సంపునూరి మల్లేశం గౌడ్, గుడిసె రమేష్, లింగంపల్లి మహేష్, సందీప్ కుమార్, అందె ఈశ్వర్,అందె శ్రీనివాస్, సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ నందించాలి: సిజిఎం రాజు చౌహన్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, శంకరపట్నం:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తునందించి ఆధార అభిమానాలు పొందాలని ఎన్పీడీసీఎల్ సిపిఎం, కరీంనగర్ నోడల్ అధికారి రాజు చౌహన్ అన్నారు. శంకరపట్నం మండలం లోని వంకాయ గూడెం, ముత్తారం గ్రామాలలో 11 కెవి విద్యుత్ పీడర్లను ఎన్పీడీసీఎ ల్ సి జి ఎం (ప్రాజెక్ట్), కరీంనగర్ నోడల్ అధికారి రాజు చౌహన్ పరిశీలించారు. కొత్తగట్టు శివారులోని వి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో (సైదాపూర్ రోడ్డు) తాడికల్, ఆముదాలపల్లి సెక్షన్ల విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సిజిఎం రాజు చౌహన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఏప్పుడు అందుబాటులో



ఉంటూ మేరుగైన సేవలు అందించాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్తును అందించాలని సూచించారు. 33 కెవి, 11 కెవి లైన్ల మరమ్మత్తులను వర్షాకాలం లోపు చేపాట్టాలన్నారు. అంతరాయలకు కారణమైన విద్యుత్ లైన్ల లకు తాకుతున్న చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఎస్ ఈ గంగాధర్, హుజురాబాద్ డి ఈ లక్ష్మారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, ఏ ఈ లు సంపత్ రెడ్డి, కుమారస్వామి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైలు ప్రయాణికులకు అలర్ట్.. పలు సర్వీసులు రద్దు..

ఏపీలో రైలు ప్రయాణికులకు ముఖ్య గమనిక. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నిర్వహణ పనులతో పలు రైళ్లను రద్దు చేయగా.. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు, దారి మళ్లిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 27 నుంచి జూన్ 23 వరకు విజయవాడ-బిట్రగుంట మధ్య నడిచే రైళ్లు (07977/07978) రద్దు చేశారు.

ఈ నెల 27 నుంచి 31 వరకు.. జూన్ 3 నుంచి 7 వరకు.. జూన్ 10 నుంచి 14 వరకు.. జూన్ 17 నుంచి జూన్ 21 వరకు బిట్రగుంట-చెన్నై సెంట్రల్ రైళ్లు (17237/17238) రద్దయ్యాయి. గుంటూరు-రాయగడ (17243/17244) రైళ్లను ఈ నెల 27 నుంచి జూన్ 24 వరకు రద్దు చేశారు. కాకినాడ పోర్ట్, విశాఖపట్నం మధ్య నడిచే (17267/17268) రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు అధికారులు. మచిలీపట్నం-విజయవాడ (07896), విజయవాడ-మచిలీపట్నం (07769), విజయవాడ-మచిలీపట్నం (07866), మచిలీపట్నం-విజయవాడ (07770), మచిలీపట్నం-విజయవాడ (07870), విజయవాడ-నర్సపూర్ (07861), నర్సపూర్-విజయవాడ (07863), విజయవాడ-భీమవరం జంక్షన్ (07283) రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ఈ రైళ్లు విజయవాడ, రామవరప్పాడు మధ్య ఈనెల 27వ తేదీ నుంచి జూన్ 23 వరకు రద్దయ్యాయి.

**తిరుమలకు వెళ్లే భక్తులకు అలర్ట్..**

ఇక, తమిళనాడు వైపు నుంచి తిరుపతికి వచ్చే రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు.

# మనీశ్ సిసోడియా జ్యూడీషియల్ కస్టడీని పొడగించిన ఢిల్లీ కోర్టు




న్యూఢిల్లీ: ఢిల్లీ రౌజ్ ఎవెన్యూ కోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీశ్ సిసోడియా జ్యూడీషియల్ కస్టడీని మే 31 వరకు పొడగించింది. సిసోడియా ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో 2023 ఫిబ్రవరి నుంచి జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆయన బాస్ అరవింద్ కేజ్రీవాల్ ని కూడా మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేశారు. కానీ ఆయన ప్రస్తుతం జూన్ 2 వరకు తాత్కాలి బెయిల్ పై బయట ఉన్నారు. ఈడి, సిబిఐ దాఖలు చేసిన అవినీతి మనీ లాండరింగ్ కేసులో మనీశ్ సిసోడియా బెయిల్ వినతులపై ఢిల్లీ కోర్టు నేడు సాయంత్రం 5 గంటలకు తీర్పు వెలువరించనున్నది. మే 14న ఢిల్లీ కోర్టు తన తీర్పు ఉత్తర్వును రిజర్వులో పెట్టింది. కాగా ఈడి, సిబిఐ మనీశ్ సిసోడియాను బెయిల్ పై విడుదల చేయబోవడాన్న వ్యతిరేకిస్తున్నాయి.

# రైతన్నల కోసం - బిజెపి రణభేరి

## మానకొండూర్‌లో రైతు దీక్ష




తెలంగాణ క్యాపిటల్ న్యూస్, మానకొండూర్ (కరీంనగర్): బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతన్న కోసం- బిజెపి రణభేరి,రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు దొంగ హామీలను ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఆరోపించారు .రైతులకు అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని, కేవలం సన్నవడ్లకే బోనస్ అని చెప్పడం సరైనది కాదన్నారు. అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో వెంటనే నిర్వహించలని అలాగే రైతులకు రైతు భరోసా 15000 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఏ విధంగా అయితే ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా రైతు కూలీలకు 12,000 రూపాయలు మరియు కౌలు రైతులకు రైతు భరోసా చెల్లించాలని అన్నారు. సత్వరమే వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని, తడిసిన వడ్లను ఏ గ్రేడ్ తో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి, గన్నేరువరం మండల అధ్యక్షులు నగునూరి శంకర్, బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, నాయకులు అప్పానీ తిరుపతి, రావుల శంకరాచారి, మియాపురం లక్ష్మణాచారి, రాసమల్ల శ్రీనివాస్, మంద సత్తయ్య, కొయ్యడ అశోక్, గీట్ల రాజి రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్,అడప రవి, కత్తి ప్రభాకర్ గౌడ్, సొన్నకుల శ్రీనివాస్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, జిల్లెల రాజమౌళి, ఎదులాపురం అశ్విన్ తేజ, వెల్మరెడ్డి రాజేందర్ రెడ్డి, శివారెడ్డి, ఆరెల్లి శ్రీహరి, కోల శ్రీనివాస్, గాడిచర్ల భూమయ్య, కిన్నెరా అనిల్, కోట శ్రావణ్ రెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, సింగిరెడ్డి రమణారెడ్డి, దుర్శేటి అజయ్, జంగిలి రాకేష్, కొమ్మా అనిల్, కొండ్ర వరప్రసాద్, అశోక్, కనుకం నాగయ్య, కాల్వ సాయికుమార్, చిట్యాల లక్ష్మయ్య, తిక్క దేవేందర్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని కడిగిపారేసిన సిఎం స్టాలిన్

చెన్నై: ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఒడిశా ఎన్నికల ర్యాలీలో తమిళులను కించపరిచేలా మాట్లాడినందుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తప్పుపట్టారు. మోడీ ఎన్నికల ప్రచారంలో మాయమైన ఒడిశాలోని జగన్నాధుని కోశాగారం తాళం చెవులు తమిళనాడుకు వెళ్లాయన్నారు. మోడీ కావాలనే తమిళులను కించపరిచేలా ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తూర్పారబట్టారు. ఓట్ల కోసం ప్రధాని ఇంత నీచానికి ఒడిగడతారా? అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ తమిళులను కించపరిచే విధానం మానుకోవాలని అన్నారు. మోడీ తమిళులపై తప్పుడు కూతలు కూసిన మరునాడే స్టాలిన్ కడిగిపడేశారు. ప్రధాని మోడీ ఒడిశా ప్రభుత్వాన్ని కూడా విమర్శిస్తూ 'నవీన్ పట్నాయక్ నేతృత్వ ప్రభుత్వంలో పురీలోని జగన్నాథుడు కూడా సురక్షితంగా లేరు, ఆరేళ్లుగా జగన్నాథుని రత్న భండార్(కోశాగారం) తాళం చెవులు కనిపించకుండా పోయాయి' అన్నారు. రత్న భండార్ తాళం చెవులపై జ్యుడీషియల్ కమిషన్ నివేదికను కూడా ఒడిశా ప్రభుత్వం తొక్కేసిందని మోడీ ఆరోపించారు.

## అమెరికా యువతను మత్తెకిస్తున్న బోర్గ్ డ్రింక్




వాషింగ్టన్: అమెరికాలో కొత్త కొత్త వెర్రులు తలెత్తుతుంటాయి. ఇప్పుడు 'బోర్గ్'(బ్లాకవుట్ రేజ్ గ్యాలెన్) అనే కొత్త త్రాగుడు ట్రెండ్ అక్కడి యువతను కైపెక్కిస్తోంది. వివిధ హానికారక పదార్థాలతో తయారు చేసే ఈ బోర్గ్ డ్రింక్ ఇప్పుడు అమెరికా కాలేజ్ క్యాంపస్లలో ట్రెండ్ గా మారింది. అల్కాహాల్, వోడ్కా, ఎలక్ట్రోలైట్ పౌడర్, కొన్ని ఫ్లేవర్స్ కలిపి దీనిని తయారుచేస్తుంటారు. సులువుగా త్రాగేలా తీయటి పానీయంగా దీనిని తయారుచేస్తారు. కానీ ఇది తీవ్ర అనారోగ్యాలకు దారితీస్తుంది. కొందరిలో వాంతులు, ఫిట్స్ వంటివి తలెత్తవచ్చు. అంతేకాక దీర్ఘకాలంలో గుండె, మెదడు సంబంధిత సమస్యలకు దారితీయవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర బోర్గ్ డ్రింక్ ప్రాచుర్యంలోకి రాడానికి ప్రధానంగా సోషల్ మీడియా కారణం. ఈ బోర్గ్ త్రాగుడు ట్రెండ్ 2022లో వెలుగుచూసింది. అయితే క్రమంగా అమెరికా అంతటా వ్యాపించింది. కాగా దీనిపై స్థానిక ప్రభుత్వాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అవగాహన సదస్సులు నిర్వహించడంతో కాస్త అదుపులోకి వచ్చిందని తెలుస్తోంది.

## ఇది తెలంగాణ దశాబ్ది..

## కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

హైదరాబాద్: తెలంగాణ మాజీ మంత్రి, టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. "కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది" అంటూ ట్వీట్ చేశారు. ఆరున్నర దశాబ్దాల పోరాటం, మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలు, వేల బలిదానాలు, త్యాగాలు, ఉద్యమ సేనాని అకుంఠిత దీక్షతో ఉద్యమం విజయతీరాలకు చేరి స్వరాష్ట్రం సాక్షాత్కారమైందని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడే ప్రజాపాలకుడిగా



స్వతంత్ర భారతదేశం మునుపెన్నడూ చూడని అభివృద్ధి నమూనా ఆవిష్కారం అయిందని తెలిపారు. పల్లె, పట్నం తేడా లేకుండా ప్రగతి రథం పరుగులు తీసిందని, ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి ఐటీ ఎగుమతుల వరకు రికార్డులు బద్దలయ్యాయని కేటీఆర్ వివరించారు. గుండెల నిండా జై తెలంగాణ నినాదం నింపుకుని గంగా జమునా తెహజీబ్ కు సాక్షీభూతంగా నిలిచామని తెలిపారు. అవమానాలు ఎదుర్కొన్న గడ్డపైనే తెలంగాణ ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేశామని కేసీఆర్ పాలన సాక్షిగా ఇది తెలంగాణ దశాబ్ది... వెయ్యేళ్లయినా చెక్కుచెదరని పునాది. జై తెలంగాణ అంటూ కేటీఆర్ భావోద్వేగాలతో స్పందించారు.

## పత్తి విత్తనం .. బంగారమాయే!

# మార్కెట్లో డీలర్ల మాయాజాలం



ఉమ్మడి ఆదిలాబాద్ : తెల్ల బంగారం పండించే పత్తి రైతన్న విత్తనాలు దొరక్క నల్ల బజారులో మోసపోతున్నాడు. కంపెనీలు, డీలర్ల మాయాజాలంలో చిక్కి విత్తనాల కొనుగోలు దశలోనే దుకాణాల ముందు పడిగాపులతో పడరాని పాట్లు పడుతున్నాడు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను బడా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించినా అధికారులు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నారు. అహరహరం శ్రమించి తెల్ల బంగారం పండించిన రైతులు మొన్నటి వరకు మార్కెట్లో ధర లేక అవస్థలు పడితే... ఇప్పుడు విత్తనాలు దొరక్క దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

**తొలకరికి ముందే రోడ్డెక్కిన రైతులు**

తెలంగాణలోని అత్యధికంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 14.40 లక్షల ఎకరాల్లో వర్షాధారంపైనే రైతులు పత్తి పంట సాగు చేస్తున్నారు. పత్తి విత్తనాల మార్కెట్ తో వేల కోట్ల వ్యాపారం చేసే పత్తి డీలర్లు, ఆయా కంపెనీలు రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకొని డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తోంది. దుక్కి దున్ని భూములు చదును చేసుకుని ఉత్సాహంగా రైతులు విత్తనాల కోసం వెళితే.. మార్కెట్లో నో స్టాక్ బోర్డులు చూసి నిరాశకు లోనవుతున్నారు. ఒక ఎకరానికి రెండు బ్యాగులు అవసరమయ్యే పత్తి విత్తన బ్యాగులు దొరక్క అవస్థలు పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో లైసెన్సు కలిగిన 1462 విత్తన దుకాణాలు ఉన్నాయి. రాశి- 659 రకం పత్తి వంగడం సాగు చేసిన రైతులు ఆశాజనకంగా దిగుబడులు సాధించారు. ఈసారి అదే కంపెనీ విత్తనాలు కావాలని ఎగబడడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని డీలర్లు విత్తనాల కొరత ఉందంటూ ప్రత్యామ్నాయ విత్తనాలు అంటగడుతున్నారు.

**గతంలో నకిలీ విత్తనాలతో మోసం..**

గతంలో ఆర్భాట ప్రచారానికి మోసపోయి అవే కంపెనీల విత్తనాలు సాగు చేసి నకిలీ విత్తనాలతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఈసారి నూటికి 80 శాతం మంది రైతులు రాశి 659కంపెనీ పత్తి విత్తనాలు కావాలని డిమాండ్ చేస్తుండగా మార్కెట్లో దొరకని పరిస్థితి. ఆదిలాబాద్ జిల్లాలోనే 10 లక్షల 50 వేల విత్తనాల బ్యాగులు అవసరమని అధికారులు గుర్తించగా, కేవలం 1,35,000 బ్యాగులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని బుకాయిస్తున్నారు. తమ జీవితాలతో ముడిపడి ఉన్న పత్తి విత్తనాల కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బడా రైతులు పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల బ్యాగులను కృత్రిమ కొరత సృష్టించి ఆ తర్వాత తొలకరి వానలు పడగానే రైతులకు ఐదు రేట్లు అధికంగా ధర వసూలు చేసి అంటగట్టే అవకాశం పొంచి ఉంది. మంగళవారం ఆదిలాబాద్ మార్కెట్లో రైతులు రాశి విత్తనాల కోసం రోడ్డెక్కి నిరసన చేయాల్సి వచ్చింది.

**సీడ్ ప్రాసెసింగ్ లో ఆలస్యం..**

పత్తి విత్తన కంపెనీలు సీడ్ ప్రాసెసింగ్, జెర్మినేషన్ పరీక్షలు, ఆ తర్వాత విత్తన శుద్ధి, ప్యాకింగ్, సర్కారు అనుమతి తదితర విధివిధానాలు పాటించాల్సి ఉంటుంది. ఇవన్నీ పూర్తి చేసిన తర్వాతే విత్తనాలు బయట మార్కెట్లోకి ప్రవేశిస్తాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రావడంతో రైతులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. జూన్ రెండవ వారం వరకు రైతులు ఓపిక పడితేనే మంచిది. రెండో వారంలోనే భూమిలో తేమశాతాన్ని బట్టి విత్తనాలు విత్తు కోవాలి. పత్తి విత్తనాల కొరతపై జిల్లా కలెక్టర్ తో సంప్రదించి నియంత్రణ చర్యలు చేపడుతాం. రైతులు సర్టిఫై చేసిన ప్రత్యామ్నాయ విత్తనాలను కూడా కొనుగోలు చేస్తే మంచిది.

**ప్రతి రైతుకు కూపన్లు జారీ చేయాలి...**

గుజరాత్ తర్వాత తెలంగాణలోని అత్యధికంగా పత్తి పంట సాగవుతోంది. హరి ప్రణాళికలోనే ముందస్తుగా విత్తనాల నియంత్రణపై కట్టడి చేయాల్సి ఉంటుంది. బలహీన రైతులకు విత్తనాలు దురగాలంటే పాసుబుక్కుల ఆధారంగా కూపన్లు జారీ చేసి అందరికీ డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలు అందించాలి. అధికారులు కూడా రైతుల్లో అవగాహన చైతన్యం పెంపొందించాలి.

## తెలంగాణ పది యూనివర్శిటీలకు ఇన్ ఛార్జీ వైస్ ఛాన్సలర్స్ నియామకం

హైదరాబాద్: తెలంగాణలోని పది ప్రభుత్వ యూనివర్సిటీల వీసీల పదవీకాలం మంగళవారంతో ముగిసింది. కొత్త వీసీల నియామకానికి సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, జవహర్ లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల ఇన్ ఛార్జీ వైస్ ఛాన్సలర్స్ లను నియమిస్తూ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.



**ఇంచార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు**

ఉస్మానియా యూనివర్సిటీ : దాన కిషోర్
జేఎన్టీయూ కి : బుర్ర వెంకటేశం
కాకతీయ యూనివర్సిటీ : కరుణ వాకాటి
అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ : రిజ్వి
తెలంగాణ వర్సిటీ : సందీప్ సుల్తానియా
పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ : శైలజ రామయ్యర్
మహాత్మా గాంధీ యూనివర్సిటీ : నవీన్ మిట్టల్
శాతవాహన యూనివర్సిటీ : సురేంద్ర మోహన్
పాలమూరు యూనివర్సిటీ : నదీం అహ్మద్
జవహర్లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ : జయేష్

## నా కుటుంబాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు: స్వాతి మాలీవాల్



న్యూఢిల్లీ : ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్ ఆరోపించారు. దీనివల్ల తన కుటుంబానికి ప్రమాదముందన్నారు. తనపై జరిగిన దాడి విషయంలో విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలైన వాహన నెంబర్లు మొదలైన వాటిని లీక్ చేయడాన్ని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా మాట్లాడుతూ " నేను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఢిల్లీ మంత్రులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నా మీద నమోదైన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. అది తప్పుడు కేసని కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు. వారికి నేనిప్పుడు బీజేపీ ఏజెంట్‌గా కనిపిస్తున్నానా? అని ఆప్ వర్గాలను నిలదీశారు. ఢిల్లీ మంత్రులు అధికారమత్తులో ఉన్నారని, నిజం ఎప్పుడైనా బయటపడుతుందన్నారు. వారు చెప్పే ప్రతి అబద్ధానికి కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. నిజం మాట్లాడినందుకు పార్టీ మొత్తం తనపై ట్రోల్ చేస్తోందన్నారు. పార్టీ లోని ప్రతి ఒక్కరినీ పిలిచి తన వ్యక్తిగత వీడియోలు ఉంటే పంపించమని చెబుతూ వాటిని లీక్ చేస్తున్నారని విమర్శించారు.